## క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలి



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, డిసెంబర్ 23: క్రైస్తవులు క్రిస్మస్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆకాంక్షించారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డీవో వెంకారెడ్డి, ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం, డిసెంబర్ 23: డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శనివారం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో రూ.10లక్షలతో యూజీడీ పనులకు శంకుస్థాపన చేశారు. జలమండలి డీజీఎం శివకృష్ణ, నాయకులు నయీమ్, యూసుఫ్, సాజిద్, శేఖర్, ఇమ్రాన్, శివశంకర్, సత్తయ్య, ఖాజ, మోహన్, చంద్రకళ, నాయుడు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నారాయణఖేడ్, డిసెంబర్ 23: మండలకేంద్రమైన నిజాంపేటకు చెందిన తంతిరి సంగయ్యకు మంజూరైన రూ.36 వేల సీఎం సహాయనిధి చెక్కును శనివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి, నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వర్‌చారి, ఉపసర్పంచ్ రాంచందర్‌రావు, నాయకులు యాదగిరి, రాజు ఉన్నారు.

## మొక్కు చెల్లించుకున్న బీఆర్ఎస్ నేతలు

కంది, డిసెంబర్ 23: సంగారెడ్డి ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలుపొందాలని మొక్కిన మొక్కును బీఆర్ఎస్ నాయకులు శనివారం చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు జంగారి సాయిగౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పాదయాత్రగా కంది మండలం బేగంపేట నుంచి గణేశ్‌గడ్డ వరకు వెళ్లి మొక్కు చెల్లించుకున్నారు. శివగౌడ్, నవీన్‌గౌడ్, భరత్‌గౌడ్, అనిల్‌గౌడ్, తరుణ్, బద్రి, అమీర్ పాల్గొన్నారు.

## చౌదరి మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు

రాయికోడ్, డిసెంబర్ 23: చౌదరి మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. శనివారం మండలపరిధిలోని శంశోద్దీన్‌పూర్ మాజీ సర్పంచ్ చౌదరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చౌదరి కుటుంబసభ్యులను ఓదార్చారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బస్వరాజు పాటిల్, శంకర్, వరం వైస్ చైర్మన్ తుకారాం తదితరులున్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

బొల్లారం, డిసెంబర్ 23: బొల్లారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని తాత్కాలిక కార్యాలయంలో చైర్‌పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 అంశాలపై చర్చించి ఆమోదించారు. రోడ్లు, వాటర్ సప్లై మెయింటెనెన్స్ పనులు, తదితర అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ అధికారుల పనితీరును కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య ప్రశ్నించారు. భూ ఆక్రమణలపై పలువురు సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్వో శ్రీధర్, మేనేజర్ నిర్మల పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి

*ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం వేంకటేశ్వరాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. సంగారెడ్డిలోని వైకుంఠపురంలో స్వామివారిని మంత్రి దామెదర, కలెక్టర్ శరత్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్*



వైకుంఠపురంలో పూజల్లో పాల్గొన్న మంత్రి రాజనర్సింహ, కలెక్టర్ దంపతులు



నారాయణఖేడ్: వేంకటేశ్వరుడి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



అమీన్‌పూర్: తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



గుమ్మడిదల: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి యాదమ్మ, తదితరులు



బొల్లారం: పూజలో కౌన్సిలర్ చంద్రారెడ్డి



జిన్నారం: కొడకంచిలో పల్లకీసేవ

## అధికారులు పనితీరు మార్చుకోవాలి

**జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి**

జహీరాబాద్, డిసెంబర్ 23: రెవెన్యూ, ట్రాన్స్‌కో అధికారులు తమ పనితీరు మర్చుకొని మూడు నెలల్లోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, లేనిచో సెలవుపై వెళ్లిపోవాలని జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన జహీరాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ అధికారులను ఆదేశించారు.

**ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం జరిగినా చర్యలేవి?**

మల్‌చల్మా గ్రామంలో పది వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం జరిగినా ట్రాన్స్‌కో అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం లేదని సర్పంచ్ పాండు రంగారెడ్డి ఆరోపించారు. పోలీసుల ఎఫ్ఆర్ఐ కాపీ తీసుకురావాలని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారని, దీనిపై జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎఫ్ఆర్ఐ నమోదు చేసి కాపీ ఇవ్వడం లేదని చెప్పారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కొత్తర్(బి)లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని, తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జగన్‌మోహన్ కోరారు. ఎంపీడీవో సుమతి, తహసీల్దార్ రవీందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాములు, జడ్పీటీసీ నాగిశెట్టిరాథోడ్, మండల పంచాయతీ అధికారి మహేశ్వర్‌రావు, ఆర్అండ్‌బీ డీఈఈ నర్సింహులు, ఏఈలు కోటేశ్వర్‌రావు, సంధ్య, జానకీరాం, ఎంపీటీసీ నర్సింహులు, ఇస్మాయిల్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గిరిధర్‌రెడ్డి

## అడవిపందికి కారు ఢీ: ఇద్దరు మృతి

కల్హేర్, డిసెంబర్ 23: హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని షిర్డీ పుణ్యక్షేత్రానికి కారులో ఐదుగురు బయలుదేరారు. 161 నంబర్ జాతీయ రహదారిపై బాచేపల్లి శివారులోని శివుని కుచ్చ సమీపంలోకి రాగానే అడవిపందిని కారు ఢీకొట్టి అదుపుతప్పి బోల్తా పడింది. తీవ్ర గాయాలతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారని ఏఎస్ఐ అంజయ్య తెలిపారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని తిరుమలగిరి నుంచి షిర్డీ పుణ్యకేత్రానికి ఐదుగురు టీఎస్ 10 ఎఫ్ఈ 8873 నంబర్ కారులో శుక్రవారం బయలుదేరారు. ఈక్రమంలో రాత్రి 11.30 గంటలకు బాచేపల్లి గ్రామ శివారులోని శివుని కుచ్చ వద్దకు చేరుకున్న సమయంలో అడ్డు వచ్చిన అడవిపందిని కారు ఢీ కొట్టి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో దూలపల్లి మాణిక్యంచంద్రశేఖర్(26) అక్కడికక్కడే మృతి చెందగా, పడకంటి ఫణిందర్ (27) నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి గాయాలు కావడంతో నారాయణఖేడ్ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతుడు పడకంటి ఫణిందర్ తమ్ముడు వికాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ అంజయ్య తెలిపారు.

## రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం

సదాశివపేట, డిసెంబర్ 23: రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంజీరా రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్ అన్నారు. శనివారం మంజీరా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని మద్దికుంట రైతు వేదికలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ప్రశంసాపత్రాలు అందజేసి శాలువాతో సన్మానించారు.



గుమ్మడిదల: ఉత్తమ రైతులను సన్మానించిన రైతు సంఘం ప్రతినిధులు

**గుమ్మడిదలలో..**

గుమ్మడిదల, డిసెంబర్ 23: జాతీయ రైతు దినోత్సవాన్ని మండల కేంద్రమైన గుమ్మడిదలలో శనివారం రైతు సంఘం అధ్యక్షుడు పోసుగారి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ చిన్నపాపని కుమార్‌గౌడ్, జాతీయ రైతు సమాఖ్య మాజీ సభ్యులు మందబలరాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఇసుక లారీలు సీజ్

కంది, డిసెంబర్ 23: కంది మండలంలో ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా సాగుతున్నది. బ్యాతోల్, ఎర్దనూర్ ప్రాంతాల్లో కొందరు అక్రమంగా ఇసుక ఫిల్టర్లను ఏర్పాటు చేసి జోరుగా దందా కొనసాగిస్తున్నారు. కృత్రిమంగా తయారు చేసిన ఇసుకను రాత్రి వేళల్లో సంగారెడ్డి, పటాన్‌చెరు తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు శుక్రవారం రాత్రి కంది ఆర్ఐ వెంకట్‌రాంరెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. బ్యాతోల్ నుంచి ఇసుక లోడ్‌తో వస్తున్న రెండు లారీలను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. లారీల యజమానులపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ ఇసుక ఫిల్టర్లు, రవాణాను సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
Hero షోరూం నందు పని చేయుటకు మెకానిక్‌లు మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను.
VIYONA MOTORS
Cheryala
Hero Showroom
9515157333

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## వైభవంగా మహా పడిపూజ

రామచంద్రాపురం, డిసెంబర్ 23: ఆర్సీపురం డివిజన్‌లోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ శనివారం వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భజన పాటలు, కీర్తనలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి కుటుంబ సభ్యులు పడిపూజలో పాల్గొన్నారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు పుష్పానగేశ్, మెట్టుకుమార్‌యాదవ్, చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, శంకర్‌యాదవ్, అవినాశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, నర్సింహ, విష్ణువర్ధన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అజీముద్దీన్, దీలిప్‌సింగ్, పరమేశ్, నర్సింహ, మహేశ్‌గౌడ్, సుధాకర్, మోహన్‌గౌడ్, కునాల్ పాల్గొన్నారు.



పడిపూజలో మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ, పక్కన కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి దంపతులు